# పనులు వేగవంతం చేయాలి

◆ ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, అక్టోబర్ 8: జిల్లా కేంద్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు వేగవంతంగా నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం పరుమాల శివారులో నూతనంగా నిర్మించిన డబుల్‌బెడ్రూం ఇండ్లు, 300 పడకల దవాఖాన నిర్మాణం, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో వీటి ప్రారంభోత్సవాలు ఉన్నందున పనులు వేగవంతంగా చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. 300పడకల దవాఖాన పనులు పూర్తైతే రోగులకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడానికి అవకాశం ఉందని చెప్పారు. రోగులకు అవసరమైన వైద్యసేవలు అన్నీ ఇక్కడ అందుతాయన్నారు. గతంలో ఏదైనా ప్రమాదం జరిగితే ప్రమాదానికి గురైనా వారిని కర్నూల్, హైదరాబాద్‌కు తరలించే వారమని ఇది అందుబాటులోకి వస్తే అన్ని వైద్య సేవలు ఇక్కడే అందుతాయన్నారు. త్వరలో ఇల్లు లేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు అందజేసి, గూడు లేని వారందరినీ ఆదుకుంటామని చెప్పారు. ఇంటి గ్రేటెడ్ మార్కెట్ నిర్మాణంతో వ్యాపారస్తులు ఒకే చోట ఉండి కూరగాయలు, పండ్లు, మాంసం ఉత్పత్తులు కొనుగోలుదారులకు ఒకేచోట లభ్యమవుతాయని, వీటిని వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ కేశవ్, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు మురళి, కృష్ణ, సర్పంచ్ రఘువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.


నర్సింగ్ కళాశాల పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

## ప్రారంభానికి సిద్ధమైన స్కూల్ కాంపౌండ్

ధరూరు, అక్టోబర్ 8: మండల కేంద్రంలోని ఎస్సీకాలనీలో పాఠశాల ప్రహరీని ప్రధానోపాధ్యాయురాలు రేవతి సొంత ఖర్చుతో నిర్మించారు. నిర్మాణ పనులు పూర్తయ్యాయని, తనతండ్రి బీఆర్ఎస్ నాయకుడు కీర్తిశేషులు పరుమాల నాగరాజు జ్ఞాపకార్థం నిర్మించినట్లు తెలిపారు.

## నిర్మాణం పూర్తి



ప్రారంభానికి సిద్ధమైన ఎల్ ఐసీ మరుగుదొడ్లు

ధరూరు, అక్టోబర్ 8: ఎల్ఐసీ ఎన్‌జీవో సంస్థ స్వచ్ఛభారత్ గ్రామాలయంలో భాగంగా మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల, జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్మించిన మరుగుదొడ్లను సోమవారం ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు హెచ్‌ఎం ప్రతాపరెడ్డి తెలిపారు.

## 18మందికి వైద్య పరీక్షలు


మల్లాపురంతండాలో వైద్యశిబిరం నిర్వహిస్తున్న సిబ్బంది

కేటీదొడ్డి/గట్టు, అక్టోబర్ 8: కేటీదొడ్డి మండలంలోని మల్లాపురం తండాలో వైద్యశిబిరం కొనసాగుతోంది. జ్వరాల నేపథ్యంలో గ్రామంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఆదివారం 18మందిని పరీక్షించారు. కార్యక్రమంలో వైద్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగాలకు ఎంపికైన వారికి సన్మానం


ఉద్యోగాలు సాధించిన యువకులతో నాయకులు

గట్టు, అక్టోబర్ 8: పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన మండలంలోని 21మంది యువతీ, యువకులను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గట్టు మండలంలో 21మంది పోలీస్ ఉద్యోగాలు సాధించడం గొప్ప విషయమని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహబూబ్‌పాషా, సీనియర్ నాయకులు బలిగేర నారాయణరెడ్డి, రేపల్లె కృష్ణ, వెంకటస్వామి గౌడ్, వరలక్ష్మి, ఆరగిద్ద నర్సింహులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### గుర్రంగడ్డలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

గద్వాల రూరల్, అక్టోబర్ 8: అన్నివర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తనయుడు సాయి సాకేత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుర్రంగడ్డ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు అన్నివర్గాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత మాటలను నమ్మొద్దన్నారు. దివి గ్రామమైన గుర్రంగడ్డ బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చొరవతో త్వరలో పూర్తి చేస్తారని గ్రామస్తులకు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి మరోసారి అవకాశం కల్పించి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలకృష్ణారెడ్డి, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రమేశ్‌నాయుడు, అశోక్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నీలేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సబ్బండవర్గాలకు బీఆర్ఎస్ భరోసా

ధరూరు, అక్టోబర్ 8: సబ్బండ వర్గాలకు అన్నివిధా లా భరోసానిస్తున్న పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని పాగుంట ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నెట్టెంపాడు, నాగర్‌దొడ్డి గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీకి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామ సర్పంచ్‌లతో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మహిళలకు అండగా నిలుస్తున్న కారు గుర్తుకు ఆడబిడ్డలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు ఫాతిమాబషీర్, ఉస్సేనమ్మ, ఎంపీటీసీ తిప్పమ్మ, ఎస్ఎంసీ చైర్మన్స్ చెన్నప్ప, పల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు పటేల్ భీంరెడ్డి, వడ్ల బసన్న, చిన్న తాయప్ప పాల్గొన్నారు.


నాగర్‌దొడ్డిలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక


పార్టీలో చేరిన ముస్లింమైనార్టీ నాయకులు

అలంపూర్, అక్టోబర్ 8: బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై అలంపూర్ మున్సిపాలిటీలో 50మంది ముస్లిం మైనార్టీలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అలంపూర్ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ అల్లాబకాష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అబ్రహం సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కండువా వేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో షాషావలి, మహబూబ్‌బాషా, శాలీబాషా, ఖాజ, మూర్తు జావళీ, రఫీక్, మున్నా, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కానిస్టేబుల్‌కుసన్మానం

ఉండవెల్లి అక్టోబర్ 8: మండలంలోని బొంకూరు గ్రామానికి చెందిన బజారన్న, విజయమ్మ దంపతుల కూతురు పుష్పలత సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. దీంతో గ్రామసర్పంచ్ శ్రీలత, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు భాస్కర్‌రెడ్డి ఇంటికి వెళ్లి శాలువా పూలమాలతో ఘనంగా సన్మనించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ మాట్లాడుతూ బజారన్న, విజయమ్మ దంపతులు దినసరి కూలీలు. వీరికి ఇద్దరు కొడుకులు, కూతురు సంతానం. నిరుపేద కుటుంబం అయినా కూతురును ఉన్నత విద్య చదివేలా ప్రోత్సహించారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పుష్పలత కానిస్టేబుల్‌గా ఎంపికవడం శుభపరిణామం అన్నారు.


పుష్పలతను సన్మానిస్తున్న సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు

## బతుకమ్మ చీరలు పంపిణీ


జిల్లెడదిన్నెలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న దృశ్యం

వడ్డేపల్లి, అక్టోబర్ 8: మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వం మహిళల కోసం అందజేస్తున్న బతుకమ్మ చీరలను రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేశారు. మండలానికి 5,527 చీరలు కేటాయించగా, వాటి పంపిణీని తాసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో రవీంద్ర పర్యవేక్షణ చేస్తున్నారు. చీరలు నాణ్యంగా, అందమైన రంగులతో, డిజైన్లతో ఉండటంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి


మల్లెందొడ్డిలో చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి

మల్దకల్, అక్టోబర్ 8: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, మహిళాభ్యున్నతికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మల్లెందొడ్డిలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. మొత్తం 750 మందికి చీరలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, మహిళలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ సభకు తరలిన ముదిరాజ్‌లు

గట్టు, అక్టోబర్ 8: ఆత్మగౌరవ సభకు హాజరయ్యేందుకు మండల కేంద్రం గట్టుతోపాటు వివిధ గ్రామాల నుంచి ముదిరాజ్‌లు ఆదివారం హైదరాబాద్ తరలారు. వారిలో ముదిరాజ్ సంఘం నాయకులు వెంకటేశ్, నాగరాజు, తిమ్మప్ప, చిన్న నర్సింహులు, లింగారెడ్డి ఉన్నారు.


ఆత్మగౌరవ సభకు తరలుతున్న ముదిరాజ్‌లు